నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 29 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 29, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12


**అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళ వారంతో తెరపడింది.** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది మొదలు ఎన్నికల్లో పోటీచేసే బీఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గాల్లోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇంటింటికీ తిరుగుతూ గెలిపించాలని ఓటర్లను కోరారు. తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. భిన్నమైన ప్రచారాలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. అన్ని కులసంఘాలు, ఉద్యోగ సంఘాలు, యువజన సంఘాలు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలతో సమావేశమై మద్దతు కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా సీఎం కేసీఆర్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మహమూద్ అలీ అభ్యర్థులకు మద్దతుగా జిల్లాలో ప్రచారం చేశారు. పోలింగ్‌కు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 30 వరకు జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు కానున్నది. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఎస్ఎంఎస్‌లు నిషేధించారు. 30 వరకు మద్యం దుకాణాలు, బార్లు బంద్ కానున్నాయి.

*- సంగారెడ్డి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*

# ష్.. గప్‌చుప్

## ముగిసిన ఎన్నికల ప్రచారం

- సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఎస్ఎంఎస్‌లు నిషేధం
- 30 వరకు జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు
- 30 వరకు మద్యం దుకాణాలు, బార్లు బంద్
- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన యంత్రాంగం
- చివరి రోజు ప్రచారంలో ఆకట్టుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు, సభలు
- గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థుల విజ్ఞప్తి
- అభ్యర్థుల ప్రచారానికి ఊరూరా బ్రహ్మరథం

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే..

- ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- మోసగాళ్లను నమ్మితే నట్టేట మునుగుతం
- కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మొద్దు
- అభివృద్ధిని ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- హత్నూర మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

12



హత్నూర మండలం నస్తీపూర్ ప్రచారంలో అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మంగళ హారతి ఇస్తున్న మహిళలు



పటాన్‌చెరు ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతం

- ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం
- యాభై రోజులు కష్టపడి పని చేశారు.. మరో 48గంటలు కీలకం
- పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి
- పటాన్‌చెరులో భారీ ర్యాలీ, అధిక సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

12

-లోపలి పేజీల్లో..

## తుదిశ్వాస వరకు ప్రజాసేవలో ఉంటా..

- ఆశీర్వదిస్తే సమస్యలు పరిష్కరిస్తా..
- కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధి శూన్యం
- మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు
- భావోద్వేగంతో కంటతడి పెట్టిన చింతా ప్రభాకర్
- సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ
- భారీసంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

3



అందోల్ : జోగిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్‌ను ఆదరించండి

- అభివృద్ధి చేస్తున్నాం..సమస్యలు పరిష్కరిస్తున్నాం..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్
- జోగిపేట పట్టణం, బొమ్మరెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ తండాల్లో ఇంటింటి ప్రచారం
- కారు గుర్తుకు ఓటేసి గెలిపియ్యాలని ప్రజలకు విజ్ఞప్తి

10



మంగళ వారం సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ కార్యకర్తల భారీ ర్యాలీ

## స్వేచ్ఛగా ఎన్నికలు

- జిల్లాలో పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు
- అభ్యర్థులు ప్రచారం చేస్తే కఠిన చర్యలు
- ఎన్నికలకు భారీ బందోబస్తు, 144 సెక్షన్ అమలు
- జిల్లాలో ఇప్పటివరకు రూ.5.40 కోట్లు సీజ్.
- ఐటీశాఖ ద్వారా రూ.19.48 కోట్లు సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శరత్

12